శ్రీకాకుళం వార్త 25
మంగళవారం 02 ఆగస్టు 2022

## అర్హులందరికీ ఉచిత రేషన్ అందించాలి



**సంతబొమ్మాళి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** అర్హులందరికీ ఉచిత రేషన్ అందించాలని, కొందరికే ఉచిత రేషన్ అందించడం సరికాదని మండల కేంద్రంలో సంతబొమ్మాళిలో తెలుగుదేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని, నాలుగు నెలల ఉచితరేషన్ అందించాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్ చలమయ్యకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అందించిన బియ్యం, పంచదార, కందిపప్పు, వంటనూనె, మినపగుళ్లు, పసుపు, కారం, ఉప్పు అన్ని నిత్యావసర సరుకులను రేషన్ షాపులలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, జిల్లా అధికార ప్రతినిధి పుక్కళ్ల శ్రీనివాసరావు, మండల తెలుగు యువత భానుప్రకాష్, సీనియర్ తెదేపా నాయకులు కర్రి విష్ణు, సూరాడ భీమారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, జిల్లా అధికార ప్రతినిధి పుక్కళ్ల శ్రీనివాసరావు, మండల తెలుగు యువత భానుప్రకాష్, సీనియర్ తెదేపా నాయకులు కర్రి విష్ణు, సూరాడ భీమారావు, మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, పంగ అసిరినాయుడు, సవ్వాన ప్రసాదరావు, గూట్ల మల్లేసు, పిట్ట రాజులు, చల్ల జగ్గారావు, లమ్మత లక్ష్మణ, వాన చక్రవర్తి, మెండ త్రినాధ, పామయల భాస్కరరావు, తెలుగు యువత నాయకులు సూరాడ దాసురాజు, సుగ్గు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లను అందజేసిన ఎంపిడిఒ



**పాలకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పాలకొండ మండలం తుమరాడ గ్రామ సచివాలయ పరిధిలో ఈ యేడాది ఆగస్టుకు గాను మంజూరైన కొత్త పెన్షన్లను మండల అభివృద్ధి అధికారి డొంక త్రినాధులు తన చేతుల మీదుగా అందజేశారు. వైఎస్ఆర్ పింఛను కానుకను గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, అక్కడి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. అలాగే బుక్కూరు గ్రామాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్‌ల భవనాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి సచివాలయ పనితీరు ఏ విధంగా వుందో అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలైన తీరును సిబ్బందితో రివ్యూ చేశారు. ఆయన వెంట బుక్కూరు సర్పంచ్, ఎంపిటిసిలు వున్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కొత్త పెన్షన్ల పంపిణీ



**పాతపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ పింఛను కానుక కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిడ్డిమి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు రెండి శాంతి చేతుల మీదుగా నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. సోమవారం తిడ్డిమి గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం తిడ్డిమి గ్రామ సచివాలయ పరిధిలో సామాజకి భద్రతా పింఛన్లను అందజేస్తూ అర్హత వున్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే వైఎస్ఆర్ పెన్షన్ కానుక ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** జాతీయ ఆహార భద్రత చట్టం కింద పేదలకు ఇవ్వాల్సిన ఐదు నెలల ఉచిత బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నెలకు 5 కిలోలు చొప్పున ఏప్రిల్ నుంచి బియ్యం పంపిణీ చేస్తుండగా రాష్ట్రంలో గడచిన నాలుగు నెలలుగా అందివ్వలేదని ఆగస్టు నెలతో కలిపి ఒక్కొక్కరికి 5 కిలోలు చొప్పున 5 నెలలకు 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, రాష్ట్ర బిసి సాధికారిత కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ యాదవ్, నందిగాం కోటి, గిలాని, కృష్ణ, జన్నెల సంతోష్‌యాదవ్, బచ్చు మోహనరావు, పాతిర్ల చంద్రశేఖర్‌రెడ్డి, దక్కత విశ్వనాధరెడ్డి, కురాస్వామి, సాడి సహదేవరెడ్డి, సుభాష్ రౌళో, రెయ్యి జానకిరావు, నాగరాజుపాత్రో, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీలో మోసం



**కోటబొమ్మాళి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ప్రస్తుత ప్రభుత్వంలో రేషన్ బియ్యంలో మోసం, రేషన్‌కార్డుల తొలగింపు, నాణ్యత లేని వస్తువుల పంపిణీ తదితర విషయాలపై ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఈశ్వరమ్మకు టీడీపీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుల ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. అలాగే ఇచ్చే రేషన్‌లో కోత, రేషన్ షాపుల్లో ఇచ్చే కందిపప్పు, పంచదార ధరల పెంపు, ఉచిత బియ్యం అందిరికి అందేలా డిమాండ్ చేస్తూ ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపిటిసి మక్క లక్ష్మణరావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), కర్రి అప్పారావు, సాసుమంతు ఆనందరావు, ముద్ద రాందాసు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అభయం సేవా సంఘం ఆర్థిక సాయం



**టెక్కలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** టెక్కలిలో ఆది ఆంధ్రవీధికి చెందిన దేవాది వెంకటరమణ కు ఫిట్స్ వచ్చి బురదలో పడిపోయి ఊపిరాడక చనిపోయారు. ఇంటి వద్ద చనిపోవడంతో ముగ్గురు ఆడ పిల్లలతో మృతుని భార్య దిక్కులేక దీనస్థితి లో ఉన్నట్లు తెలుసుకున్నటెక్కలి అభయం యువజన సేవా సంఘం వెంటనే స్పందించి ఆ చిన్నారులకు ఆదుకోవాలనే ఆలోచనతో రూ.24 వేలు, అలాగే శ్రీకాకుళంలో ఉన్న ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ లింగాల రమేష్ అందించిన 6వేల రూపాయలను కలిపి మొత్తం 30వేల రూపాయలను ఆ ముగ్గ ఆడపిల్లల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయమని చిన్నారుల తల్లికి అందజేసినట్లు అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ఈ కుటుంబానికి నెల రోజులకు సరిపడే విధంగా 25 కేజీల రైస్‌తో పాటు 20 రకాల నిత్యావసర వస్తువులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయం సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, సెక్రటరీ లాడి కామేశ్వరరావు, సంఘ సభ్యులు ఎన్.సింహాచలం, బి.నాగరాజు, మున్నా, బి.అశోక్, జగదీష్, ఎ.వీరభద్రాచారి, బి.చంద్రకాంత్, బి.గణేష్ మరియు శ్రీను, ఢిల్లీ పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు పంపిణీ జగనన్న ఘనత

**జెడ్‌పి ఛైర్మన్ విజయసాయిరాజు**



**కవిటి, ఆగష్టు1 ప్రభాతవార్త:** అర్హులందరికీ రాజకీయాలకతీతంగా పింఛన్లు పంపిణీ ముఖ్యమంత్రి జగనన్న ఘనత అంటూ జెడ్‌పి ఛైర్మన్ పిరియా విజయసాయిరాజు అన్నారు. ఈమేరకు సోమవారం మండలం కవిటిపంచాయితీ కార్యాలయంలో కొత్తపించన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జెడ్‌పి ఛైర్మన్ విజయ సాయిరాజు మాట్లాడుతూ అర్హతే కొలమానంగా అర్హులందరికీ పించన్లును ఇంటింటికీ వచ్చి పంపిణీ చేసే ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే చెల్లిదని అన్నారు. గతంలో పచ్చచొక్కాలకు దండంపెడితే అందించే పించన్లు నేడు అర్హతే ప్రధాన కొలమానంగా ఇంటినుంచే మీకు అర్హత ఉంటే పించన్లు అందించే చర్యలు వచ్చాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న హాయాంలో అర్హతే కొలమానం రాజకీయాలుకాదు అంటూ ఘంటాపథంగా తెలిపారు. ఈ కార్యక్రమములో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన జరగగా ఎంపిపి కడియాల పద్మప్రకాష్, ఎంపిడిఒ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు పూడి నేతాజి, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, ఎంపిటిసిలు పూడి నీలాచలం, దుద్ది హేమలత ధర్మారావు, శంకరరావు, ఉప సర్పంచ్ కుమారి ధుర్యోధన, నేతలు బర్ల నాగభూషణం, ఎలమంచి నీలయ్య, ఎన్ని సంతోష్‌లతో పాటు పలువురు నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐపై దాడి కేసులో 12మంది అరెస్ట్ : డిఎస్పీ శ్రావణి



**సీతంపేట, ప్రభాతవార్త ఆగస్టు 1 :** విధి నిర్వహణలో ఉన్న బత్తిలి ఎస్సై సీతరాం, సిబ్బంది పై దాడి కేసుకు సంబంధించి 12మందిని అరెస్ట్ చేసినట్లు పాలకొండ డిఎస్పీ శ్రావణి తెలిపారు. సోమవారం సీతంపేట పోలీస్‌స్టేషన్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు భామిని మండల సతివాడ పంచాయతీ కొత్తగూడ గ్రామంలో నాటుసారి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు బత్తిలి ఎస్సై సీతరాం సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం ఆ గ్రామానికి వెళ్లారు. అయితే అక్కడ నాటుసారా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకునే తరుణంలో గ్రామస్థులు ఎస్సైపై దాడికి యత్నించారు. ఈ దాడిలో ఎస్సై సీతరాంతో పాటు పోలీస్ సిబ్బంది కూడ గాయపడ్డారు. వీరిని మెరుగైన వైద్య చికిత్స కోసం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. అయితే సోమవారం కార్డెన్‌సెర్చ్‌లో భాగంగా తమ పోలీస్ సిబ్బంది కొత్తగూడ గ్రామంలో సోదాలు నిర్వహించగా మరలా గ్రామస్థులు పోలీసుల పై దాడికి యత్నించినట్లు డిఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుల పై దాడికి యత్నించిన 12 మందిని గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆమె పేర్కొన్నారు. 12 మంది ముద్దాయిల్లో ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలిపారు. నాటుసారి వంటకాలు, విక్రయాలు, రవాణ వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రేరణ, సత్పరివర్తన వంటి కార్యక్రమాలను గిరిజన ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. విలేఖరుల సమావేశంలో డిఎస్పీతో పాటు సిఐ శంకర్రావు, ఎస్సై హైమావతిలు పాల్గొన్నారు.

## మహిళల జీవనోపాధికి గ్రూపు రుణాలు

**–స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ బిఎఎన్‌మూర్తి**



**ఆమదాలవలస, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఆమదాలవలస స్వయంశక్తి సంఘాల మహిళలకు, వారి కుటుంబ సభ్యులకు జీవనాధారమైన ఏ విధమైన ఆదాయ అభివృద్ధి కార్యక్రమానికైనా అవసరమైన రుణాలను తక్షణమే మంజూరు చేస్తామని ఆమదాలవలస స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ బిఎఎన్ మూర్తి తెలిపారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం విఓఎల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పంచసూత్రాలు పాటిస్తున్న అన్ని సంఘాలకు వారు చేస్తున్న పొదుపు ఖాతా నుంచి సభ్యుల అవసరం మేరకు ఇంటర్నల్ లెండింగ్ చేసుకోవడానికి విత్‌డ్రాలకు బ్యాంకుకు రావాలని కోరారు. మా బ్యాంకులో మీరు ఖాతాలు తెరవడానికి, లోను మంజూరు చేయడానికి గాని ఏ రకమైన ఇబ్బంది ఏర్పడినా స్వయంగా నన్ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పైడి కూర్మారావు, స్టేట్‌బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ దామోదరరావు, శ్రీనిధి మేనేజర్ సత్యారావు, లీగల్ కంప్లైంట్స్ ఎపిఎం హరికృష్ణ, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను చూసి బెంబేలెత్తుతున్న ప్రతిపక్షం



**వీరఘట్టం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షం వారు బెంబెలెత్తిపోతున్నారని ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని తన సొంత గ్రామంలో కొత్తగా మంజూరైన 35 పింఛన్లును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు చేకూర్చడమే జగనన్న లక్ష్యమని, ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా సంక్షేమాన్ని ఆపేది లేదంటూ ముందుకు దూసుకుపోతున్నారన్నారు. వీరఘట్టం మండలంలో అభివృద్ధిపై ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఇందులో భాగంగానే వీరఘట్టంలో 5.50 కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీలో అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందుతున్నాయని అన్నారు. అభివృద్ధి అంటే కేరాఫ్ అడ్రస్‌గా వైకాపా ప్రభుత్వం మారిందని ఎంపిపి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ధ్యేయం



**సంతబొమ్మాళి, ఆగస్టు 1 ప్రభాతవార్త** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ధ్యేయమని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి అన్నారు. మండలంలోని గోవిందపురం సచివాలయంలో సోమవారం వైఎస్సార్ నూతన పింఛన్లును ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావుతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అందుకే సంక్షేమ పథకాలు అర్హులందరికీ పక్కాగా అందుతున్నాయని స్పష్టం చేశారు. మండలంలో 282 నూతన పింఛన్లు మంజూరయ్యాయని ఎంపిడిఓ ఉమాసుందరి తెలిపారు. ఈ సందర్భంగా 22 మంది లబ్ధిదారులకు పింఛన్లపంపిణీ చేశారు. అలాగే ఉమిలాడ కోటపాడు, భావనపాడు, బోరుభద్ర, ఆర్‌హెచ్‌పురం, నౌపడ సచివాలయంలలో నూతన పింఛన్లును పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి గోవింద్, ఎంపిడిఓ ఉమాసుందరి, సర్పంచ్‌లు రెయ్యి రామిరెడ్డి, బుద్దా మోహన్‌రెడ్డి, బుసకల లక్ష్మికాంతం, కెల్లి లక్ష్మి, పిలక బృందాదేవి, వడ్డివాడ పంచాయతీ ఇన్‌చార్జ్ పల్లి రామారావు, పంచాయతీ కార్యదర్శి డిల్లేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌బిఎం2:

## ఆదివాసీ దినోత్సవానికి స్థల పరిశీలన

**– ఏర్పాట్లు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశం**

**– మన్యంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన**



**సీతంపేట, ప్రభాతవార్త ఆగస్టు 1 :** ఈ నెల 9వ తేదీన సీతంపేట ఐటిడిఎ పరిధిలో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లుకు సంబంధించి అధికారులు స్థల పరిశీలన చేపట్టారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ సీతంపేట మన్యంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఎంతో ఘణంగా నిర్వహించేందుకు గాను స్థల పరిశీలన చేసారు. మల్లి గురుకుళ పాఠశాలను సందర్శించి అక్కడ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రం సీతంపేటలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల మైదానం, ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌ను పరిశీలించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసే అవకాశాలు ఉన్న నేపదజ్యంలో కలెక్టర్ సభాస్థలిని పరిశీలించారు. సీతంపేటలోని ఆశ్రమ బాలుర పాఠశాల మైదానంలోనే కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఐటిడిఎ పీవో బి నవ్య, పాలకొండ ఆర్డీఓ హేమలత, డిఎస్పీ శ్రావణీ, టిడబ్ల్యు ఇఇ మురళీని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు.

**అధికారికంగా ఖరారు కాని సిఎం పర్యటనః**

రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా సీతంపేట ఐటిడిఎ పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఎంతో ఘణంగా నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరౌతారా? లేదా అనేది ఇంకా తెలియలేదు. కాని సిఎం పర్యటనకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల 6వతేదీన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడి వివాహానికి సిఎం హాజరై ,9వ తేదీన సీతంపేటలో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొంటారని తెలుస్తోంది. ఈ పరిశీలనలో కలెక్టర్‌తో పాటు డిడి నగేష్, తహశీల్దార్ నర్సింహమూర్తి, ఐకెపి ఏపిడి నారాయణరావు, ఎస్సై ప్రభావతి, ట్రాన్స్‌కో ఏడిఇ తిరుమలరెడ్డి, డిపీవో సతీష్ తదితరులు ఉన్నారు.

## భోగాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం



**పలాస, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మందస మండలం భోగాపురం పంచాయతీలో సోమవారం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిత్లీ తుపాన్ కారణంగా ఈ గ్రామంలో చాలా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, గత తెలుగుదేశం పార్టీ నాయకులు కనీసం వీరిని ఆదుకునే ప్రయత్నం చేయలేదని, ముఖ్యమంత్రి చల్లని దీవెనలతో మంచి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని మంత్రి సీదిరి తెలిపారు. కార్యక్రమంలో మంత్రితోపాటు మందస మండలం ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, వైస్‌ఎంపిపిలు సీర ప్రసాద్, ఆదినారాయణ, మందస మండలపార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, ఎమ్మార్వో పాపారావు, ఎంపిడిఓ తిరుమలరావు, ఎపిఎసిఎస్ చైర్మన్ ఢిల్లీరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహారభద్రత పథకం దారిమళ్ళించిన వైసిపి ప్రభుత్వం

**– ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్**



**కవిటి, ఆగష్టు1 ప్రభాతవార్త:** ఆహారభద్రత పథకాన్ని దారిమళ్ళించి పేదప్రజల పెట్టకొట్టి పథకాన్ని అటకెక్కించారంటూ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ ద్వజమెత్తారు. ఈమేరకు సోమవారం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్‌తోపాటు మాజీ జెడ్‌పిటిసిలు బెందాళం రమేష్, పొందల క్రిష్ణారావు అలానే మాజీ ఎఎంసి ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ, మాజీ జిల్లాకోప్సన్ సదానందరౌళో స్థానిక తహాల్దార్ కార్యాలయానికి చేరి డిటి రామచంద్రరరావుకు వినతిపత్రం అందించి తక్షణమే ఏప్రెల్ నెల నుంచి సెప్టెంబరు వరకు కేంద్రం ఆహారభద్రత పథకంలో బాగంగా అందిస్తున్న ఉచిత బియాన్ని పంపిణీ చేయాలంటూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భముగా ఎమ్మల్యే డాక్టరు బెందాళం ఆశోక్ మాట్లాడుతూ పేదప్రజలకు కేంద్రం ఆహారభద్రత పథకంలో బాగంగా అందిస్తునన ఉచితబియ్యాన్ని వాటి సొమ్ములను దారిమల్లించిదని కేంద్రం దీనిపై ప్రశ్నిస్తే తూతూ మంత్రంగా ఆగష్టు, సెప్టెంబరు నెలకు సంబదించి ఉచితబియాన్ని పంపిణే చేయడానికి ముందుకు వచ్చిందని ఎద్దేవా చేసారు. పేద ప్రజల సొమ్ములను ఇతర పథకాలకు అందించి ఆహారభద్రత పథకాన్ని తుంగలో తొక్కారని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఏప్రెల్ నెలనుంచి పేదప్రజలకు అందిస్తున్న ఉచిత బియ్యాన్ని మెత్తాన్ని అందజేయకుంటే తెలుగుదేశంపార్టీ తరపున ఉద్యమము చేపడతామని అన్నారు. అంతేకాక పౌరసరఫరాల ద్వారా అందజేస్తున్న సరకులు పూర్తిగా మాయం చేసి కేవలం బియ్యాన్ని అందిస్తున్న ఘనతకూడా ముఖ్యమంత్రి జగన్మ్మోహన్‌రెడ్డిదేనంటూ దుయ్యబెట్టారు. ఈ కార్యక్రమములో ఎంపిటిసి ప్రతినిధి సంతోష్‌పట్నాయక్ మాజీ ఎంపిటిసిలు బార్ల చిన్నబాబు, దేశంనేతలు కొర్రాయి వాసుదేవరావు, వజ్జ రంగారావు, మాజీ ఎంపిటిసి పొల్లాయి లోకనాధం, జిల్లా రైతుసంఘం కార్యదర్శి పుల్లట సంతోష్, మాజీ సర్పంచ్ ప్రతనిధి నర్తు పురుషోత్తంలతోపాటు పలువురు దేశంనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ



**కొత్తూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 62,79,486 మంది లబ్ధిదారులకు ఆగస్టు 1 నుంచి వైఎస్సార్ పింఛను కానుక కింద నేటి నుంచి 5వ తేదీ వరకు పింఛన్లు పంపిణీ జరుగుతున్న సంగతి తెల్సిందే. ఇందులో భాగంగా కొత్తూరు మండల మేజర్ పంచాయతీలో నూతనంగా మంజూరైన పింఛన్లును స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి అందజేశారు. అలాగే గుండి గ్రామ పంచాయతీలో ఉన్న అర్హత గల 14 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన 3 రకాల పెన్షన్లు సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడమైనది. మూడు రకాల పింఛన్లలో వికలాంగులకు 2, వితవంతువులకు 4, వృద్యాప్యం 8 మంజూరైనట్లు సర్పంచ్ సింహాద్రినాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, సెక్రటరీ వెంకటరమణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. వీటితో పాటు ఓంద్రుజోల పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ జరిగింది.

# అధ్వాన్నంగా రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థ

**- టిడిపి జిల్లా మహిళా అద్యక్షురాలు వనజాక్షి విమర్శ**

**- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**



**నెల్లిమర్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థ అధ్వాన్నంగా మారిందని తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అద్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలను , అవినీతిని అరికట్టి పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక తహసీల్దార్ కెవి రమణరాజుకు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రేషన్ పంపిణీ వ్యవస్థను నీరు గార్చారని అన్నారు. గతంలో సరుకులను నెలలో ఏ రోజైనా వీలు ఉన్నప్పుడు తీసుకునేవారని, ఆ పరిస్థితికి తాజా ప్రభుత్వం తిలోదకాలు పలికిందని అన్నారు. వీధుల్లోనికి వస్తున్న వాహనం వద్ద ఎండలో పడిగాపులు కాచి గంటల కొలదీ నిరీక్షించాల్సి వస్తుందని వనజాక్షి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత బియ్యం అందజేయకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా ఉచిత బియ్యం పంపిణీ చేయలేదని ఆమె ఎద్దేవాచేశారు. పేదవారికి ఇస్తున్న కంది పప్పు, పంచదార ధరలను దారుణంగా పెంపుదల చేశారని ఆమె విమర్శించారు. తక్షణమే రేషన్ వ్యవస్త ను మార్పు చేసి పాత పద్దతులను, పాత ధరలను అమలు చేయాలని వనజాక్షి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి లెంక హైమావతి, పార్టీ రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, పార్టీ నాయకులు గురాన అసిరి నాయుడు, అవనాపు సత్యనారాయణ,రెడ్డి వేణు,కళ్యాణపు సత్యనారాయణ, నారాయణ రావు, నరవ రామలక్ష్మి, కృష్ణవేణి,మీనాక్షి, లక్ష్మణరావు, రెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం



**గజపతినగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రేషన్ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మాజీ ఎంఎల్ఏ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు విమర్శించారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రేషన్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసనకార్యక్రమం నిర్వహించారు. అలాగే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మాజీ ఎంఎల్ఏ అప్పలనాయుడు చేతుల మీదుగా తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆహార భద్రత కార్యక్రమాలకు ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందని అన్నారు. కందిపప్పు, పంచదార ధరలను పెంచి లబ్దిదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 8 రకాల సరుకులను పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అద్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు,పార్టీ రాష్ట్ర నాయకుడు పివివి గోపాల రాజు, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, కరణం శివరామకృష్ణ,గుంట్రోతు గోవింద, లెంక బంగారునాయుడు, బొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు కొండపల్లి బాస్కరనాయుడు, కొరుపోలు రమేష్‌కుమార్,బండారు బాలాజీ,అల్లు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీరందివ్వడమే సర్కార్ ధ్యేయం



**గరివిడి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఇంటింటికి కొళాయిలు ద్వారా నీటి సరఫరా చేసి ప్రజల దాహార్తి తీర్చడంలో జగన్ సర్కార్ ఎల్లప్పుడూ ముందుంటుం దని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరావు అన్నారు. సోమవారం మండలంలో బొండపల్లి గ్రామంలో జలజీవన్ స్రవంతి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కొళాయిల ద్వారా నీటి సరఫరా చేసే బృహత్తర కార్యక్రమానికి వాకాడ, మీసాల భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ప్రతీ పేదవానికి ఆరోగ్యకరకమైన జీవనాన్ని అందివ్వడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, వైకాపా నేతలు రాళ్ళపూడి గణపతిరావు, ఎలకల అప్పలనాయుడు, గేదె ఆదినారాయణ, పొన్నాడ కుమార్, గుడివాడ శ్రీరాములునాయుడుతో పాటు ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు పాల్గొన్నారు. కాగా కొత్తగా మంజూరైన పిఛన్లుని కొండపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ప్రమీల కుమారి, వైస్ సర్పంచ్ బమ్మిడి కార్తీక్, ఇఒ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. కాగా కొండపాలెం గ్రామంలో జడ్పీటీసీ వాకాడ శ్రీను కె.పాలవలసలో మీసాల విశ్వేశ్వరావు, తాటిగూడలో యడ్ల అప్పారావు, వెదుళ్ళవలసలో సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, వైస్ ఎంపిపి గుడివాడ శ్రీరాములునాయుడు పంపిణీ చేశారు. వృద్దులు, వితంతువులుకు కొత్తగా పించన్లు మంజూరీతో వారిలో ఆనందరం తొణికిసలాడింది.

# రేషన్ వ్యవస్థ నిర్వీర్యం!



**కురుపాం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కురుపాం మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కె.వి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, మాజీ జిల్లా కోఅప్షన్ సభ్యులు రమేష్ చంద్ర పండా, తెలుగు రైతు జనరల్ సెక్రటరీ కర్రి శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు చంటి, లైలా, బుడ్డు, సాయి, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన



**పార్వతీపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్ సోమవారం పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం (పేరేడ్ గ్రౌండ్)లో వేడుకలు నిర్వహణకు నిర్ణయించిన సంగతి విదితమే. ఈ మేరకు మైదానంలో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న వేదికను ఇరువైపులా ప్రదర్శనశాలలుగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. శాఖల ప్రగతిని చూపే శకటాలు ప్రదాన ద్వారం మీదుగా మైదానంలోకి ప్రవేశించి ప్రదర్శన అనంతరం బయటకు వెళ్టటకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి ఇరువైపులా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూర్చొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను అదనపు ఎస్పీ డాక్టర్ ఒ.దిలీప్ కిరణ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, డిఎస్పీ ఎ.సుభాష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీరాములు, రహదారులు భవానాల శాఖ ఇఇ ఎం.జేమ్స్, డిఇఇ అప్పాజీ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ జె.శాంతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజల ఆహార భద్రతకు మంగళం



**వేపాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ప్రజలకు ఆహారభద్రత అనేది రాజ్యాంగ బద్దంగా సిద్ధంచిన హక్కు అని దశాబ్దాలుగా అమలవుతున్న ఆహారభద్రత కార్యక్రమాలకు గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో తిలోదకాలివ్వడం బాధకరమని టిడిపి వేపాడ మండల అద్యక్షులు గొంప వెంకట రావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఈ విషయంపై పలువురు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ ఎస్.కృష్ణంరాజుకు టిడిపి సభ్యుల బృందం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ కొరవడిందని, రేషన్ షాపుల్లో ఇచ్చే సరుకుల్లో నాణ్యతా అంతంత మాత్రంగానే ఉంటోందని, కందిపప్పు, పంచదార ధరల్ని అమాంతం పెంచేయడంతో కార్డు దారులకు అదనపు బారం మోసారని దుయ్యబట్టారు. మండలం వ్యాప్తంగా వందలాది రేషన్ కార్డులు రద్దయ్యాయి. కరోనా సమయంలో ప్రకటించి పిఎంవికెఎవై పథకం కింద అందించాల్సిన ఉచిత బియ్యం పథకాన్ని గత నాలుగు నెలలుగా నిలిపివేశారు. ఇప్పుడు అమలు చేస్తున్నప్పటికీ కొందరికి మాత్రమే ఇస్తున్నారు. ఈ నిర్ణయం ఆహారభద్రత చట్టాన్ని ఉల్లంఘించడమేనని తెలిపారు. 2019కి ముందు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రేషన్ షాపుల్లో రూ 1కి కిలోబియ్యం, రూ.40కి కిలో చొప్పున రెండు కిలోల కందిపప్పు రూ.10కి అరకిలో పంచదార, రూ.16.50కి కిలో గోదమ పిండి, రూ.12కి అయోడైజ్డ్ సాల్ట్ సహ కిలో రూ1 చొప్పున జొన్నలు, రాగులు వంటి చిరుధాన్యాలు, మహిళలకు సబ్సిడీతో శానిటరీ పాడ్స్ సుమారు ఎనిమిది రకాల వస్తువులు అందించడమైంది. ఇదే సమయంలో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండగలకు 500 కోట వ్యయంతో పండగ కానులను రాష్ట్రంలో 1.47 కోట్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా అందించడం జరిగింది. జగన్ అధికారంలోకి వచ్చాక రేషన్ వ్యవస్థను మొత్తాన్ని నాశనం చేశారు. కార్డుదారులకు బియ్యం, పంచదార, కందిపప్పు మాత్రమే అందిస్తున్నారు. రేషన్ వ్యవస్థ ద్వారా ఇవ్వాల్సిన సరుకులు సంఖ్యను కుదించి బియ్యానికి మాత్రమే పరిమితం చేశారు. ఇది ఆహారభద్రత చట్టాన్ని తుంగలో తొక్కడమే అవుతుంది. బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార, సహా చిరుధాన్యాలు, గోదమపిండి వంటి గతంలో అమలైన అన్ని రకాల సరుకుల్ని కూడా రేషన్ వ్యవస్థలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జి.భారతి, దాసరిలక్ష్మి, వి.జగ్గిబాబు, పి.వెంకటరమణ, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాల సంస్కృతి తెలుగుదేశం పార్టీదే

**- వైకాపా పట్టణ నాయకులు ధ్వజం**



**విజయనగరం (ప్రభాత వార్త) :** కబ్జాల సంస్కృతి తెలుగుదేశం పార్టీదేనని వైకాపా పట్టణ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ మాట్లాడుతూ నగరంలో నిర్మించతలపెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ స్థలాన్ని కబ్జా చేసినట్లుగా తెలుగుదేశం నాయకులు ఆరోపించడం సిగ్గుచేటన్నారు. కబ్జాలు చేసే సంస్కృతి తెలుగుదేశం పార్టీ నాయకులకు, ఆ పార్టీకే దక్కుతుందన్నారు. గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీకలు ఏ విధంగా స్థలాలు కేటాయిస్తారో, తమ పార్టీకి కూడా కార్యాలయం నిర్మాణానికి స్థల కేటాయింపులు జరిగాయని తెలుసుకోవాలన్నారు. గల్లీ గల్లీలో తెలుగుదేశం నాయకుడు నుండి తాడేపల్లి తెదేపా కార్యాలయం వరకు చేసిన కబ్జాల పర్వాన్ని వివరించమంటారా అని ప్రశ్నించారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ఇన్నాళ్లు చేసిన కబ్జాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. నగరంలో అనేక ప్రాంతాలు కబ్జాలు చేసి ఆర్థికంగా బలోపేతమై పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నవారు ఎంతో మంది ఉన్నారన్నారు. అలాంటిది తమ పార్టీ కార్యాలయం గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. నిబంధనల ప్రకారం తమ కార్యాలయ నిర్మాణానికి స్థల కేటాయింపులు జరిగితే, లేనిపోని ఆరోపణలు చేయడం క్షమించరానిదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారునాయుడు, ముద్దాడ మధు, బొద్దాన అప్పారావు, గుజ్జల నారాయణరావు, అల్లు చాణక్య, కడియాల రామకృష్ణ, రెడ్డి గురుమూర్తి, బొంగ భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం



**పాచిపెంట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరకు కోటికి పెంట సచివాలయంలో సోమవారం నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు సర్పంచ్ ఎ.అప్పల నాయుడు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పింఛన్‌దారులు పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అప్పల నాయుడు మాట్లాడుతూ నిరుపేదలు అయిన వృద్దులకు వికలాంగులకు ఒంటరి మహిళకు జగనన్న మంజూరు చేసిన పింఛను చాలా ఉపయోగకరమని జన్మజన్మలకు జగనన్నను పింఛన్‌దారులు మరులేరని ఆయన అన్నారు. మండలంలో సోమవారం సచివాలయాల్లో నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో పాచిపెంట ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు పింఛన్లు అందజేశారు.

# ఉల్లిభద్ర సచివాలయ పరిధిలో దిశ ప్రత్యేక డ్రైవ్



**గరుగుబిల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండలంలోని ఉల్లిభద్ర సచివాలయ పరిధిలో ఎర్రన్నగుడి జంక్షన్ వద్ద ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు దిశయాప్ ను ఏ విధంగా డౌన్‌లోడ్ చేయాలి, యాప్ ఎలా వాడాలో మహిళలకు ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఏ అత్యవసర సమయంలోనేనైనా ఎస్ఒఎస్‌పై ఒక్కసారి ప్రెస్ చేస్తే వెంటనే మీ దగ్గరకి వచ్చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, ,మహిళా అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీలు సాధికారత - అవకాశాలు అన్వేషణ మీద మోటివేషన్ టాక్



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎం.వి.జి.ఆర్. కళాశాలలో స్త్రీలు సాధికారత-అవకాశాలు అన్వేషణ మీద మోటివేషన్ టాక్ నిర్వహించారు. ఈ ప్రోగ్రాంకి బెంగుళూరుకు చెందిన భావన రాజేష్ రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా భావన రాజేష్ మాట్లాడుతూ ఫైనాన్సియల్ సేఫ్టీ, బిజినెస్ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, క్రెడిట్ దితర అంశాలపై అవగాహన కల్పించారు. విమెన్ తమ యొక్క ఇన్నర్ స్ట్రెంగ్థ్స్ గ్రహించడం, మంచి విమెన్ ఇంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగడానికి కొన్ని విలువైన పాయింట్స్‌ను తమ దినచర్యలో పాటించాలని చెప్పారు. ఎంవిజిఆర్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం. సారాహ్ కమలా కుమారి మాట్లాడుతూ ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రాముఖ్యతను, ప్రస్తుత ప్రపంచ మార్కెట్ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని యంగ్ అండ్ డైనమిక్ ఎంట్రెప్రెన్యూర్స్‌గా ఎదగాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎల్.రాజు, ఎంవిజిఆర్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.సారాహ్ కమలాకుమారి, డా.జి.సువర్ణ, అన్ని డిపార్ట్‌మెంట్లకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.


విజయనగరం వార్త

25

మంగళవారం, 02 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం


# వైకాపా పాలనలో ఆహార భద్రతకు తిలోదకాలు

**- రేషన్ వ్యవస్థ తీరుపై తెలుగుదేశం పార్టీ ధ్వజం**



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైకాపా పాలనలో రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆహార భద్రత లేకుండా పోయిందని టీడీపీ విమర్శించింది. గతంలో మాదిరిగా అన్ని రేషన్ సరుకులు కార్డుదారులకు ఇవ్వడంతో పాటు కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని కూడా పంపిణీ చేసి ఆహార భద్రతను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రేషన్ షాపుల్లో ఇచ్చే సరుకులను కుందించడంతో పాటు కందిపప్పు, పంచదార ధరలను పెంచేశారని, సరుకుల్లో నాణ్యత కూడా లోపించిందన్నారు. అంతే కాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేసిన పేదలకు ఉచిత బియ్యం కరోనా కష్టసమయంలో అమలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలలుగా కార్డుదారులకు పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. పాత పద్దతిలో రేషన్ సరుకులను ప్రజలు డీలర్ల వద్దకు వెళ్లి వారికి కావాల్సిన రోజున విడిపించుకునేవారన్నారు. అయితే ఇప్పుడు మొబైల్ వాహనం ద్వారా ఇంటింటికి ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయం ఎక్కడా అమలుకాకపోగా వాటికి చేస్తున్న ఖర్చు కూడా వృధాగా మారిందన్నారు. ఇంటింటికి వెళ్లి రేషన్ ఇవ్వాల్సిన మొబైల్ వాహన నిర్వాహకులు ఒకచోట వాహనాన్ని ఉంచి పది, పదిహేను ఇళ్లవారిని పిలిచి రేషన్ పంపిణీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి, క్రిస్మస్ పండగల సమయాల్లో పండుగ కానుకగా అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కార్డు దారులకు ఇచ్చేదన్నారు. ఈ ప్రభుత్వం గత మూడేళ్లుగా అటువంటి కానుకలేవీ లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థ విధానంలో మార్పులు చేసి పేదల ఆహార భద్రతకు అనువుగా సరుకులను నాణ్యమైనవి, తక్కువ ధరలకు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొద్దుల నర్సింగరావు, కనకల మురళీమోహన్, ప్రసాదుల ప్రసాద్, గంటా పోలినాయుడు, కంది మురళీనాయుడు, కోండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూములకు పట్టాలివ్వాలి



**మెంటాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండలంలోని ఆగూరు రెవెన్యూ సర్వే నెంబర్‌లో 240/3, 240/5, 240/6గల 12 ఎకరాలు ఫారెస్టు పోరంబోకు భూములను గత 50 ఏళ్లుగా సాగు చేసుకుని గంటిచోడివలసలో జీడి పంటల పండించుకుని జీవనం సాగిస్తున్న గిరిజనులకు పట్టాలు ఇప్పించాలని కలెక్టర్, ఆర్డీఒ, తహశీల్దార్‌లను అనేక పర్యాయాలు కోరినప్పటికీ నేటికీ పట్టాలు ఇవ్వలేదని పట్టాలేనందున రైతుభరోసా రాయితీలు పొందలేక పోతున్నామని పట్టాలను ఇప్పించాలని కోరారు. గుర్ల తమ్మిరాజుపేట గ్రామానికి చెందిన దాకారపు అప్పలస్వామి, దాకారపు సత్యం తమ సాగు భూములు వేరే చోట ఆక్రమించకున్నారని గజపతినగరం కోర్టులో 2007 సంవత్సరంలో దావా వేయడం జరిగింది. కోర్టు మా పేరు డిక్రి ఇచ్చినప్పటికీ సాగుదారులకు పట్టాలు ఇవ్వడంలో అదికారుల నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారని సాక్ష్యం మా పట్టాలు ఇవ్వాలని ఇతర వ్యక్తుల నుంచి వేదింపులు నుంచి కాపాడాలని న్యాయం చేయాలని కోరుతూ సిపిఎం పారీ నాయకులు రాకోటి రాములు, జానకిరావు, రామకృష్ణ, గేదెల సన్యాసి, గేదెల సూరితోపాటు పలువురు తహశీల్దార్‌ల కార్యాలయం వద్ద దర్నా చేసి వినతి పత్రం తహశీల్దర్ ఆదిబాబుకు అందజేశారు.

# తల్లిపాలు వారోత్సవాల్లో పాల్గొన్న సిడిపిఒ



**సాలూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ 4,5 వార్డుల కౌన్సిలర్ల గొల్లపల్లి వరప్రసాద్, నిమ్మకాయల సువర్ణమ్మ ఆధ్వర్యంలో పెద హరిజనపేటలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో 1వతేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించు కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఒ సత్యవతి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డపుట్టిన వెంటనే తల్లిపాలను అందించాలని, ఆరుమాసాల వరకు ఈ విధంగా చేస్తే బిడ్డకు మంచి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదని, తల్లిపాలు తాగని పిల్లలకు ఇమ్యూనిటీ చాలా తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ వ్యవస్థను పునరుద్దరించాలి : టీడీపీ



**బొబ్బిలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పేదలకు ఇచ్చిన రేషన్‌ను వైఎస్ఆర్ ప్రభుత్వం తిరిగి పునరుద్దరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం తాహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. స్థానిక తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం వద్దకు టీడీపీ శ్రేణులు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో హిందువులకు సంక్రాంతికానుకు, మస్లిలకుతోఫా క్రిష్టియన్లుకు క్రిష్టమస్సు కానుకలు ఉచితంగా అందజేసారని, ఇప్పుడు అవన్ని పూర్తిగా ఎత్తివేయడం జరిగిందన్నారు. తిరిగి పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 459 కొత్త పింఛన్లు మంజూరు



**దత్తిరాజేరు, ఆగస్టు 1 ప్రబాతవార్త :** మండలంలోని 35 పంచాయతీలుగాను 459 కొత్త పింఛన్లు మంజూరైనట్లు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం తెలిపారు. పొరలి గ్రామంలో ఎంపిపి గేదెల సింహాద్రప్పలనాయుడు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా 17 సచివాలయంలో ఆ కార్యదర్శులు ఆధ్వర్యంలో మండల నాయకులు పింఛన్ల పంపిణీ చేశారు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణంలో ఈ పింఛను కార్యక్రమం పంపిణీతో వృద్దులు వితంతవులు దీర్ఘకాలిక సమస్యలతో ఉన్న పింఛన్ అందడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్‌లు మంత్రి క్రాంతి కుమార్, గర్భాపు విజయలక్ష్మి, వైఎస్ఆర్‌సిపి నాయకులు సుమల గోవింద రెడ్డి, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

